# పన్నెండు గంటలు

చంద్రశేఖరానికి ఎంత కోపము వచ్చినా పిల్లలమీద చేయిచేసుకుని ఎరుగడు. ఆరోజున అతనికి ఎందుకో విపరీతకోపం వచ్చింది. అసలే చికాకుపడుతున్నాడు. దానికితోడు ఇంట్లో లలిత మందు త్రాగకుండా అల్లరిచేస్తున్నది. వాళ్ల అమ్మను వేధించుకు తింటున్నది. లలితకు నాలుగేళ్లు. మందు త్రాగకుండా మారాం చేయటంలో మహా పట్టుదలగలది. ఎవరు ఎన్ని చెప్పినా వినదు. పావుగంట నేపటి నుండే కుర్చీలో పడుకుని చూస్తున్నాడు— తల్లి మందు త్రాగమని ప్రతిమాలుకోవడం, లలిత త్రాగకుండా మారాం చేస్తూ అల్లరి చేయడం. "మందు త్రాగకపోతే జ్వరం ఎలా తగ్గుతుందీ..." అని కసిరాడు చంద్రశేఖరం. ఆమాట వినిపించుకోనట్లుగా లలిత తల్లిని ఏడిపిస్తూనే ఉంది. చంద్రశేఖరం కుర్చీలోంచి లేచి ఒక్క ఉరుకులో ఇద్దర దగ్గరకూ వచ్చి నిల్చున్నాడు. "లలితా మందు తాగుతావా లేదా...దెబ్బలు పడతాయి..." అని అరిచాడు. లలితలో ఏవిధమైన మార్పూ లేదు. ఇద్దరూ బలవంతంగా లలిత గొంతులో మందుపోశారు. లలిత మింగలేదు. మందు, మందుతోపాటు అంతకు ముందు తీసుకున్న ఆహారం అంతా వాంతి చేసుకుంది. చంద్రశేఖరానికి కోపం ఆగలేదు. ఆ కోపంలో తను ఏంచేస్తున్నాడో తనకే తెలియలేదు. లలిత వీపుమీద, చెంపమీద ఎన్ని దెబ్బలు పడ్డాయో లెఖలేదు. లలిత కక్కటిల్లి పోతున్నది. చంద్రశేఖరం ఊరుకోలేదు. అతనిముఖం కందగడ్డలా కందిపోయింది. ఇంకా దెబ్బలు కొడుతూనే ఉన్నాడు. లలిత వెక్కివెక్కి ఏడుస్తూ మరో వాంతి చేసుకుంది. మాలతికి ఏంచేయడానికీ తోచక చంద్రశేఖరం కళ్ళల్లోకి చూస్తున్నది. ఉగ్రుడైన శేఖరం వణికిపోతున్నాడు. 'అంతగా కొట్టడం దేనికి ఊరుకోండి' అని అడగల్గింది మాలతి. అంతవరకుండే తిరుగుముఖం పట్టబోతున్న చంద్రశేఖరం గబగబా వెళ్ళి కుర్చీలో పడుకున్నాడు. ఏడుస్తున్న లలితను మాలతిదగ్గరకు తీసుకున్నది. లలిత విపరీతంగా ఏడుస్తున్నది. శేఖరం చెవులుమూసుకుంటేబావుండు ననుకున్నాడు. కుర్చీలోంచి లేచి చరచరా బయటకువెళ్లి రోడ్డుమీద పడ్డాడు. కొన్ని గజాలు నడిచినతరువాత...ఎక్కడికి...ఎందుకు...పోతున్నాననే ప్రశ్న ఎదురైంది. దగ్గరున్న కొట్టుకువెళ్లి సిగరెట్టు కొనుక్కొని, ముట్టించి ఇంకా ముందుకు పోతున్నాడు.

* * *

చంద్రశేఖరం ఇంటికి తిరిగివచ్చేటప్పటికి దాదాపు ఎనిమిది గంట లయింది. లలిత ప్రశాంతంగా నిద్రపోతున్నది. మాలతి ప్రక్కనే కూర్చునిఉన్నది. అతను కుర్చీలో పడుకోబోతుంటే... "ప్రొద్దుపోతున్నది...భోజనానికి లేవండి...అన్నది మాలతి...సన్నగా ఊఁ..అన్నాడు శేఖరం. అంతకన్నా వారిద్దరిమధ్యా ఏ సంభాషణా జరగలేదు. భోజనం చేస్తున్నంతసేపూ శేఖరానికి పదార్థాలు ఏమీ రుచించలేదు. యంత్రంలా భోంచేసి మళ్ళీ కుర్చీలో పడుకున్నాడు. మాలతి దగ్గరగావచ్చి

'వెంచాకా'

నిల్చుని...దానిమీద కోపం ఇంకా ఉందాలా...అంతగా కొట్టారు... దాని ఒళ్లు సలసల కాగిపోతున్నది...చూడండి" అన్నది. శేఖరం మాట్లాడలేదు. కాని లోపల కంపించి పోతున్నాడు. తన బలహీనతను ఆమెకు తెలియజేయడం ఇష్టంలేదు. "నాకు చికాకుగా ఉంది...మాట్లాడకు..." అన్నాడు. అతని ధోరణిలో కోపం లేకపోయినా మాటలు బరువుగా ఉన్నాయి. మాలతి వెళ్ళిపోయింది.

తొమ్మిది కావస్తూవుంది. మాలతి వంటఇంట్లో పనిచేసుకుంటూ ఉంది. గుమ్మంలోకి వచ్చి..."నేను సినిమాకు వెళ్తున్నాను..."అని శేఖరం...బయలుదేరాడు. శేఖరం మనసులో ఏదో బాధపడుతున్నాడనుకుంది మాలతి.

చంద్రశేఖరం సినిమాలో కూర్చున్నాడన్న మాటేగాని సినిమా అతను నిజంగా చూస్తున్నాడనే నమ్మకం కలగలేదు. తెరమీద లలితే ఏడుస్తూ, తను లలితను కొట్టడం వెర్రికలల్లో చూస్తున్నాడు. ఇలాంటి చిన్నవిషయం అతన్ని ఎందుకు బాధిస్తున్నదో అర్థం కాలేదు. "చూడండి దాని ఒళ్లు సలసల కాగిపోతున్నది..." అన్న మాలతి మాటలు అతనికి వినిపిస్తున్నయి. శేఖరం సినిమా చూస్తూనే ఉన్నాడు. మిగతా ప్రేక్షకులంతా హాయిగా చూస్తున్నారు. తన ప్రక్కనున్న ప్రేక్షకుడు హాయిగా ఆనందిస్తున్నాడు. తన కళ్లు సినిమా చూడగలిగినా శేఖరం ఏం చూస్తున్నదీ తెలియడంలేదు. ప్రేక్షకులంతా లేచి నిల్చున్నారు ఒక్కసారి. తనూ లేచాడు.

సినిమానుండి ఇంటికి తిరిగివస్తూ రకరకాలుగా ఆలోచించసాగాడు. లలితను కొట్టడం అనేది చాలా చిన్నవిషయం: అది అతన్ని ఇంతగా ఎందుకు బాధించాలి? లలితను తన చేతులారా కొట్టి చంపినట్టు... మొదలైన దృశ్యాలన్నీ అతని మనసును కలవరపరుస్తున్నయి. నాలుగు దెబ్బలు తగిలినంత మాత్రాన లలిత లేనాటుంది? ...తన ముద్దులపాపాయి... అప్పుడు ఏమీ ఎవరూ చెప్పగలరు. కొంచెం జ్వరంగా వుంది. తరువాత రెండు వాంతులు. దెబ్బలు కొట్టింతరువాత ఒళ్ళు కాగిపోతూంది...ఆ దెబ్బల భయానికి గుండె ఆగిపోవచ్చు ......ఎన్నడూ పిల్లమీద చేయిచేసుకోని వాడు ఆరోజు ఎందుకు చేసుకోవాలి? చంద్రశేఖరంలో తర్కం ప్రారంభం అయింది. ఇల్లు సమీపించే కొద్దీ అతనికి ఆరాటం భయం ఎక్కువయినయి...ఏమీ ఫరవా లేదు... మామూలుగా జ్వరం వచ్చింది...నిదానంగా తగ్గిపోతుంది. తాకొస్తను? అనవసరంగా ఆదుర్దాపడటం ఏమిటి చిన్నపిల్లలకదె అని ధైర్యం తెచ్చుకోవడానికి ప్రయత్నం చేశాడు. కాని చంద్రశేఖరంలోని బలహీనత అతన్ని లొంగదీసింది. కంపించి పోతున్నాడు. కాళ్లు తడబడుతున్నాయి. మరో పదిగజాల దూరంలో ఇల్లు వస్తోంది. చంద్రశేఖరం తను నడుస్తున్నానని భావించడంలేదు. ఎవరో అతన్ని నడిపించి తీసుకు వెళ్తున్నట్లుగా ఉంది.

తలుపు కొట్టగానే మాలతి తలుపుతీసింది. తడబడుతున్న అడుగులతో శేఖరం తన మంచందగ్గరకువెళ్ళి పడుకున్నాడు. మాలతి రావడం, మంచినీళ్లు కావాలా అని అడగడం అతనికి తెలియలేదు.

ఎటువైపు పడుకున్నా అతనికి నిద్ర పట్టటంలేదు. పడిపడిలేచి నిమిషాలు అటూ ఇటూ దొర్లినతరువాత లేచి కూర్చున్నాడు. అటువైపుగా చూశాడు. లలిత నిద్రపోతూంది. మాలతికూడా పక్కనే పడుకుని ఉంది.

లలిత అని అతి సన్నగా [illegible]

(40-వ పేజీ చూడండి)

[చాంగ్, అతని భార్య ఒకరి నొకరు చూస్తూ మెదలకుండా ఉంటారు.]

చాంగ్: మనం వంటపనికి పూనుకుందాం పద.

భార్య: ఆ పని నేను చేస్తాను. మీరు విశ్రాంతి తీసుకోండి

[ఆమె కూరలు తరుగుతుంటే అతడు ఆమెను చూస్తాంటాడు ఏదైనా పనిచేయాలని అనుకొంటాడు. చీపురు తీసికొని నేల ఊడుస్తుంటాడు.]

భార్య: (టేబుల్ శుభ్రం చేస్తుంటే ఒక డిజయిన్ (డ్రాయింగు తీసి అతనికి చూపి) ఈ కాగితాన్ని ఏమి చేయమంటారు?

చాంగ్ (డ్రాయరులో ఉంచు— ఉంచు తాపుకదూ? (పనివాడు ఏడుస్తుంటాడు చాంగ్ వాడివద్దకు పరుగెత్తుతాడు) అః బాబు! మేలుకొన్నావా? నాన్న ఎత్తుకుంటాడుగా నిన్ను - (సముదాయిస్తూ బిడ్డను ఎత్తుకొంటాడు)

భార్య (చాంగ్ వద్దకువెళ్లి) అబ్బాయిని యిలా యివ్వండి

చాంగ్. వద్దు! వద్దు!! నేనిప్పుడు చేసే పనీలేదుగా - అబ్బాయిని కాసేపు ఎత్తుకుంటాను. (పిల్లాడిని బుజ్జగిస్తుంటాడు)

(తెర) ★

# చాకిరి

(20-వ పేజీ తరువాయి)

అమ్మాయి పేరు విమల. ఇంటర్ ప్యాసయింది. నాజూకయిన మనిషి మితభాషిణి. ముహూర్తం నిశ్చయమయింది

పెళ్లయింది కూడా—వదిన కూడా వచ్చింది ఇరుగుపొరుగుల రాక హెచ్చింది. వాళ్ల హాస్యాలు మా వదినకి సరిపడలేదు.

ఒకరోజు నాతో అంది

"చూడవోయ్ వీళ్ళు వీళ్ల హాస్యాలు చూస్తే నాకు ఒళ్లు మండుతుంది నన్నంతా వాళ్లు 'ఎగ్జిబిషను'లో మృగాన్ని చూచినట్లు చూస్తున్నారు అయినా వీళ్లతో చస్తున్నాం. ఒకావిడ అంటుంది 'ఎంత చదివావని' 'ఇంటరని' చెప్పా 'మా వాడు అదే చదువుతున్నాడు. అయినా ఈ కాలపు ఆడవాళ్లతో వేగలేక చస్తున్నాం. ఎందుకమ్మా యింతింత చదువులు చాకలిపద్దు వ్రాయడం వస్తే చాలు కదా. ఎంత చదివినా కుండలే గతి మనకి' అంటుంది. మరొక నారీమణి 'వంట చేతవునా' అంటుంది. చూడవోయ్ గోష్టి! నేను చదువుకున్న దానిని. నాకు వంట రాదు. వంటంటే తలనొప్పి. ఎప్పుడూ చీపురు చేత్తో పట్టలేదు. 'ఉద్యోగం' చేయమన్నా చేస్తా కానీ ఈవంటా గింటా చేయలేను" నేనీ విషయం అమ్మతో చెప్పా.

'అయ్యో ధర్మ వంట రాదూ. ఇంకేం నలుగురల్లా అయిగుసరయాం బండెడు చాకిరీ వంట వచ్చేమో ఇద్దరం సర్దుకుపోగలం అనుకున్నా బాగానే వుంది" అంది అమ్మ

మర్నాడీ విషయం ఇరుగుపొరుగులకి తెలిసింది అంతా 'వింతమృగం'లా చూస్తున్నారు వదినని

ఏపని చెప్దామన్నా వదినకి లాభం లేదు ఒకరోజు అమ్మ వదినతో

'చూడమ్మా నేను ఈ పనితో వేగలేకుండా వున్నాను ఏదో కాస్తయినా పనిలో సహాయం చేయాలి. ఆ వంకాయలు కాస్త కోసి పెట్టమ్మా' అంది

వదినకి జాలి వేసింది కాబోలు

'సరే అత్తమ్మా నేను యిలా కూర్చోవడం బాగలేదు 'డొమెస్టిక్ సైన్సు' చదివినా బాగుంటేది అంది వదిన.

వంకాయలు కోయడంమాట అటుంచి చెయ్యి కోసుకుంది

గంజి వార్చడంలో కాళ్లమీద పోసుకుంది కాలంతా కాలింది ఆస్పత్రిలో నెలరోజులు గడిపాక తిరిగి వచ్చిందింటికి.

సుకుమారి అయిన తన భార్యకి ఇంత అన్యాయం జరగడం చూచి అన్నయ్య అమ్మతో 'ఇంకే పనీదానికి చెప్పొద్దు' అని నిష్కర్షగా చెప్పేశాడు.

ఇంక అమ్మేం చేస్తుంది

'స్వావలంబన' అన్నట్టు రోజూ తనపని తాను చేసుకుంటోంది అమ్మ వదినకి ఒక పని చెప్తే ఒట్టు. అయినా మా అమ్మకి బండెడు చాకిరీ తప్పలేదు పాపం. ★

# పన్నెండు గంటలు

(10-వ పేజీ తరువాయి)

న్నది నిద్రలో మాలతి నిద్రపోతున్నదీ, కళ్లుమూసుకుని ఊరికే పడుకున్నదీ తెలియడంలేదు నెమ్మదిగా వెళ్లి లలిత దగ్గర కూర్చున్నాడు. వళ్లు పట్టుకు చూశాడు సలసల కాగిపోతున్నది మాలతిని పిలవడానికి ధైర్యం చాల్లేదు లలిత వైపు చూస్తూ కొంచెంసేపు కూర్చున్న తరువాత .మాలతి "మీరు పడుకోగూడదా దేనికి అంత ఆదుర్దాపడతారు .. తెల్లవారేటప్పటికి జ్వరం జారుతుంది .." అన్నది మాలతి తన నుద్దేశించి ఆమాట చెప్తున్నదని అతనికి తోచలేదు. నిద్రలో మాట్లాడు తుంటున్నదేమో .మరి

నిద్ర సరిగా పట్టడంలేదు లలితకు జ్వరం తగ్గిందేమోనని చూస్తున్నాను .. దాని విషయమై నాకేమీ ఆదుర్దా లేదు ." అని అక్కడ నుండి లేచాడు చంద్రశేఖరం

మాలతికి నవ్వుదామా అనిపించింది. చంద్రశేఖరం వింత ప్రకృతి ఆమెకు తెలియంది కాదు

మళ్ళీ వెళ్లి పడుకున్నాడన్న మాటే గాని అతనికి నిద్రపట్టలేదు తెల్లవారితే అతనికి కొంచెం ధైర్యం వచ్చేటట్లుగా ఉంది కాని తెల్లవారటంలేదు. రాత్రి ఎనిమిది గంటలనుండీ అతని మనసు స్వాధీనం తప్పింది చిన్న చిన్న విషయాలకు ఈరకంగా బాధపడటం చంద్రశేఖరానికి అలవాటయినప్పటికీ, ఆరోజుమాత్రం అతన్ని పీల్చి పిప్పిచేస్తున్నది తనకు పైకో ఎవాలిసిన్ తెలుసును తగు అవసరంగా ఎందుకు ఇంతగా బాధపడుతున్నాడో కారణం కనిపెట్టడానికి ఆలోచించి విఫలుడైనాడు "నా బాలిక మీద ఇంత .. వేదన. బాధ.. బాధ.. అని నా మనసులో భోరున ఏడ్చాడు భగవంతుడు ఎవరిని ఎందుకు నిందించినా తనను నిందించుకున్నా తెల్లవారకపోయినా మాత్రం ఇంకా జరగలేదు నేనీ రకంగా బాధపడుతూ జీవించలేను నా జీవితానికి ఒక ఫుల్ స్టాప్ పెట్టమని ప్రభువుకి ఒక వరం అడుగుదామనుకున్నాడు "

ఇతర్ని ఇంకా బాధపెట్టేటట్లుగా తెల్లవారి చంద్రశేఖరం కళ్లు [illegible] ఉన్నాయి అతనికోసమే అన్నట్టుగా తెల్లవారింది సూర్యభగవానుడికి నమస్కారం పెట్టి లేచి కూర్చున్నాడు చంద్రశేఖరం

ఆరు. ఏడు ఎనిమిది కావస్తోంది. ఏడుగంటలకు కాఫీ ఇస్తూ, "లలితకు జ్వరం కొంచెం జారింది" అన్నది మాలతి

శేఖరం ఏమీ మాట్లాడలేదు " తగ్గక ఏం చేస్తుందీ నీవంత ఆదుర్దాపడటం ఎందుకు " అన్నాడు.

"ఈపూట కూడా దానికి అన్నం పెట్టకుండా ఉంటే సాయంకాలానికి పూర్తిగా తగ్గిపోతుంది" అన్నది మాలతి

—ఎనిమిది గంటలయింది లలిత దగ్గరకువచ్చి "నాన్నగారూ. నాకు జ్వరం తగ్గిపోయింది మాతాగా అమ్మ అన్నం పెట్టనంటున్నది నే నివ్వాళ అన్నం తింటా. కళని మారాం చేసింది

దాదాపు పన్నెండుగంటలు మనస్సుతో పెనుగులాడుతున్న చంద్రశేఖరం లలితను దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు ★

డాన్‌క్విక్ సెట్
వెల రెండురూపాయలు
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు